క్లుప్తంగా

పందుల దాడిలో పంట నష్టం


దెబ్బతిన్న మొక్కజొన్న పంట

కుంటాల: మండలంలోని అందాకూర్ గ్రా మంలో పడకంటి సాయి అనే రైతు మొక్కజొన్న చేనుపై అడవిపందులు దాడి చేయగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నాడు. యాసంగిలో తనకున్న ఐదెకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా ఆదివారం రాత్రి పందుల దాడిలో ఎకరం నష్టపోయినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని రైతు వేడుకున్నాడు.

బిల్లులు విడుదల చేయాలి

కడెం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఎ.లక్ష్మీప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో సౌకర్యాలు, విద్యార్థుల కు సంఖ్యకు సరిపడ ఉపాధ్యాయులు లేనందున బోధన కుంటుపడుతుందని పేర్కొన్నారు. టెట్ లేకుండా ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. జిల్లా కోశాధికారి ధర్మరాజ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సునీల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, తదితరులున్నారు.

అయోధ్య యాత్రికుడికి సన్మానం


మాధవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కుభీర్: ఇటీవల అయోధ్య వరకు పాదయాత్రగా వెళ్లి వచ్చిన కుభీర్‌కు చెందిన యువకుడు జాదవ్ మాధవ్‌ను ఆదివారం మండల కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు హన్మాండ్లు, పి.పిరాజీ, ప్రబంధకారిణి సభ్యులు దొంతుల లింగన్న, పోగుల బాబు, శంకర్, వాసు తదితరులు ఉన్నారు.

ముధోల్ సీఐగా మల్లేశ్



ముధోల్: ముధోల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం సీఐగా జి.మల్లేశ్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పని చేసిన వినోద్ బదిలీపై ఐజీ కార్యాలయానికి వెళ్లారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న జి.మల్లేశ్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. నూతన సీఐకి ఎస్సైలు సాయికిరణ్, మోహన్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం

మామడ: పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ఈనెల 31న ముగుస్తున్నందున మండలంలోని పొన్కల్‌లో సర్పంచ్ భూమేశ్వర్, ఉపసర్పంచ్ నరేశ్‌రెడ్డి, వార్డుసభ్యులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పాలకమండలి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీడీవో గోవర్దన్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానుకలు, విరాళాలు సేకరణ

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో రెండేళ్లకోసారి సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వహించనున్నారు. ఈ జాతర నిర్వాహకులు రేణుకమ్మ ఆధ్వర్యంలో సోమవారం ముధోల్‌లోని వీధుల్లో ర్యాలీ తీసి భక్తుల నుంచి విరాళాలు, ఒడిబియ్యం, కానుకలు సేకరించారు. సమ్మక్క–సారలమ్మ ఆలయ పూజారి రేణుకమ్మ, ధర్మకర్త పూజారులు జాదవ్ సతీశ్‌కుమార్, సత్యవతి తదితరులున్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి

సోన్: విద్యార్థులు సైన్సుపై ఆసక్తి పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగ పరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ బాధ్యులు కల్యాణి, సైన్స్ ఉపాధ్యాయులు భీమేశ్వర్, సంగీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

కుంటాల: స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించేలా చూడాలని టీజీబీ ఆర్‌ఎం డీవీఎస్ రామారావు పేర్కొన్నారు. సోమవారం కుంటాల టీజీబీలో ఐకేపీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సభ్యులు తీసుకున్న వ్యవసాయ, విద్య, వ్యాపార, గృహ, వాహన రుణాలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో బీఎం సంతోష్, ఏపీఎం అశోక్, ఎఫ్ఓ వెంకటేష్, అకౌంటెంట్ సుమలత, కోటేశ్వర్, విక్రమ్ పాల్గొన్నారు.

హై సెక్యూరిటీ నంబర్‌ప్లేట్ తప్పనిసరి

- నిర్మల్‌పట్టణ సీఐ పురుషోత్తం
- పలు ప్రాంతాల్లో కార్డన్‌సెర్చ్


నిర్మల్‌లోని మహాలక్ష్మివాడలో మాట్లాడుతున్న పట్టణ సీఐ పురుషోత్తం

నిర్మల్‌టౌన్: వాహనాలకు తప్పనిసరిగా హైసెక్యూరిటీ నంబర్‌ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్మల్ పట్టణ సీఐ పురుషోత్తం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మివాడలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ధ్రువపత్రాలు సరిగా లేని 40 బైక్‌లు, ఆటోను సీజ్ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం తాగి నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రుల మీద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సెకండ్‌హ్యాండ్ వాహనాలను కొనేటప్పుడు అన్ని పత్రాలు చూసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో పట్టణ ఎస్సైలు రాజేశ్వర్‌గౌడ్, శంకర్, సిబ్బంది ఉన్నారు.

ఉమ్రి(కే)లో 81 బైక్‌లు స్వాధీనం

తానూరు: ప్రజల భద్రత కోసమే పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు భైంసారూరల్ సీఐ నైలు అన్నారు. సోమవారం మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో తెల్లవారుజామున కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీఐతోపాటు, నలుగురు ఎస్సైలు, ఏఎస్సైలు 50 మంది పోలీస్ సిబ్బంది ఇళ్ల ముందు నిలిపి ఉన్న వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాల్లేని మూడు వాహనాలు, 81 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ మాట్లాడుతూ తప్పనిసరిగా వాహనాల ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని వాహనాదారులకు సూచించారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సైబర్ నేరాలు జరుగుతున్న తీరు వివరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్సై సందీప్ తదితరులు ఉన్నారు.


తానూరు: ఉమ్రి(కే)లో పట్టుబడిన వాహనాలు

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

దిలావర్‌పూర్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీపీ పాల్దె అక్షర అనిల్ అన్నారు. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన దిలావర్‌పూర్ మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ శాఖత పరిధిలోని ప్రగతి నివేదికలను సభ్యులకు చదివి వివరించారు.

గ్రామాల్లో చేపడుతున్న పనుల వివరాలను సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకెళ్లారు.


కాల్వ సర్పంచ్ తిరుమలశ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ అక్షర, జెడ్పీటీసీ రమణారెడ్డి

పంట విక్రయించే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా.. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను అధికారులు విధిగా నమోదు చేయాలని జెడ్పీటీసీ తక్కల రమణారెడ్డి సూచించారు. గ్రామాల్లో ఇంటింటికీ మిషన్ భగీరథ జలం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు సంబంధిత శాఖ అధికారులను కోరారు. ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుందని.. సమావేశానికి హాజరైన ఆయా గ్రామాల సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఇందులో ఎంపీడీవో మోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆంగ్లభాష నైపుణ్య పోటీలు

తానూరు: విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు పెంచేందుకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలస్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఈఎల్‌టీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమన్న యాదవ్ మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఆంగ్ల సామర్థ్యం పెరిగి పోటీతత్వం అలవడుతుందన్నారు. ఈసందర్భంగా మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సాయిబాబు, ఆంగ్ల ఉపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఆంగ్లంలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. స్పెల్ విజార్డ్ పోటీల్లో ఖానాపూర్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ ప్రథమస్థానం, ఎంజేపీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అశ్విని ద్వితీయ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు ప్రకాశ్, శ్రీలత తెలిపారు. డ్రామా పోటీల్లో నందిని(మస్కాపూర్ జెడ్పీఎస్ఎస్) ప్రథమ స్థానంలో నిలిచి వచ్చే నెల 5న జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్, బి.నరేందర్, ఎ.శ్రీనివాస్, కె.సంధ్యారాణి, పద్మ, అనిత తదితరులున్నారు.


ఖానాపూర్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కడెం: డ్రామా, స్పెల్ విజార్డ్‌లో పోటీల్లో మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో డ్రామా, స్పెల్‌విజార్డ్ పోటీలు నిర్వహించారు. డ్రామా విభాగంలో గంగోత్రి, సాత్విక, వరుధిని, శ్రీ హర్షిని ప్రథమస్థానంలో.. స్పెల్ విజార్డ్‌లో గీతశ్రీ ద్వితీయస్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు.

కద్తాల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సోన్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో మండల స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆరాధన మాట్లాడుతూ స్పెల్ విజార్డ్ పోటీల్లో కద్తాల్ పాఠశాలకు చెందిన ఎం.చైత్ర, డ్రామా పోటీల్లో అదే పాఠశాలకు చెందిన విద్యార్థుల బృందం ప్రథమ స్థానం పొందినట్లు తెలిపారు. సంజయ్, చంద్రశేఖర్, సురేఖ, శైలజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.


కడెంలో డ్రామా పోటీల్లో విద్యార్థులు


సోన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి

లక్ష్మణచాంద: రైతులు మూస ధోరణి వదిలి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో సెంటర్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయన పాల్గొని ఆధునిక వ్యవసాయంతో లాభాలను వివరించారు. నానోయూరియా, బిందు సేద్యం, గ్రీన్‌షెడ్ నెట్, రేయిన్ పైపుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా వినియోగంతో ఖర్చులు తగ్గుతాయన్నారు. నానోయూరియాను డ్రోన్ సాయంతో పిచికారీ చేస్తే మొక్కలపై నేరుగా పడి అధిక దిగుబడి వస్తుందన్నారు. అనంతరం బిందుసేద్యంపై పలు సూచనలు చేశారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా 10 మంది రైతులకు వేప నూనె, నానో యూరియా.. 15 మంది రైతులకు గ్రీన్ షెడ్‌నెట్, 25 మంది మహిళలకు టైలరింగ్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. డిప్యూటీ ఎఫ్ఆర్ఓ నజీర్‌ఖాన్, సీఆర్డీ డైరెక్టర్ సుందర్, సీఈఓ ప్రీతి, ఏఈఓ ఉమామహేశ్వరి, రోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏవో ప్రవీణ్‌కుమార్

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఖానాపూర్: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సెకండ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీల్లో మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనభరిచారు. బీర్నంది జెడ్పీఎస్ఎస్‌కు చెందిన మచ్చ నాగచైతన్య, భురక రమేశ్, భూపతి రిశ్వంత్ బంగారు పతకం సాధించారు. గోసంపల్లె బ్రిలియంట్ పాఠశాలకు చెందిన గుగ్లావత్ యుక్తిక, భూక్య శ్రావణ్ బంగారు పతకం, గడ్డం వరుణ్ వెండి పతకం సాధించారని కరాటే శిక్షకులు మచ్చ మనోహర్ తెలిపారు. బీర్నంది వాసు విద్యాలయానికి చెందిన మచ్చ అక్షర్ బంగారు పతకం, ఖానాపూర్‌లోని ఏసీఈ స్కూల్‌కు చెందిన జి.తేజస్విని, కావ్య, ఎస్.తేజస్విని బంగారు పతకం,లక్ష్మినారాయణ కాంస్య పతకం అందుకున్నారని పేర్కొన్నారు. హెచ్ఎంలు నాగమొగిలి, వెంకటేశ్, తదితరులున్నారు.

గుడిసె వాసులకు పట్టాలివ్వాలి

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్రంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసించే వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుర్గం నూతన కుమార్, డాకూర్ తిరుపతి మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారిపై ప్రజా నాయకులపై కేసులు నమోదు చేశారన్నారు. కేసులు ఎత్తివేసి పేదలకు పట్టాలివ్వాలని కోరారు. భైంసా మండలం మహాగాం, ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలివ్వాలని కోరారు. చిట్యాల శంకర్, నిర్మల్ మండల అధ్యక్ష కార్యదర్శులు బరుకుంట గంగారం, చందుల సాయికిరణ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న నాయకులు

కార్యదర్శిపై చర్యలకు వినతి

ముధోల్: మండలంలోని కారేగాం గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సోమవారం పలువురు కారేగాం గ్రామస్తులు ఎంపీడీవో సురేశ్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన మహిళ మహా రాష్ట్రలో చనిపోతే ఇక్కడ చనిపోయినట్లు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేశారన్నారు.

చెకుముకి పోటీలు

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాలలో సోమవారం చెకుముకి పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్య ంలో నిర్వహించిన ఈ పరీక్షలో 80 మంది వి ద్యార్థులు పాల్గొన్నారు. కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ భీంరావుదేశాయ్, డైరెక్టర్ పోతన్నయాదవ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

అవగాహన

ఖానాపూర్: మండలంలోని సత్తన్‌పల్లి రైతువేదికలో సోమవారం ఖానాపూర్, కడెం మండలాల రైతులకు డ్రీమ్ సొసైటీ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగునీటి పొదుపు పద్ధతులు, సహజ వనరుల బడ్జెట్, వాటర్ బడ్జెట్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. జీవనోపాధి, వ్యవసాయ అనుబంధ రంగ పద్ధతులను వివరించారు. కుట్టు మిషన్ కుట్టే పలువురు మహిళలకు టైలరింగ్ కిట్లతోపాటు రేయిన్ పైపులు అందజేశారు. రాజేందర్‌రెడ్డి, ప్రణీత, చిన్నయ్య, సంధ్య ఉన్నారు.

'శక్తివందన్' వర్క్‌షాప్‌లో జిల్లా నేతలు


కార్యక్రమంలో బీజేపీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన నారీశక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాదులో నిర్వహించిన వర్క్‌షాప్‌లో జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్‌ను జిల్లా నాయకులు సామ రాజేశ్వర్‌రెడ్డి, కమల్ నయన్, ఆకుల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, నాయన సంతోష్, రావుల పోశెట్టి, కేశవ, అశోక్, జెడ్పీటీసీ రమేశ్, మల్లేశ్, మహేందర్‌రెడ్డి, అలివేలుమంగ, రజిని వైద్య, సామ భూలక్ష్మి, సాదం స్వప్న, ఆడెపు లలిత కలిశారు.

రాయితీ గొర్రెలు పంపిణీ చేయాలి

ఖానాపూర్: గొల్ల, కుర్మలకు రెండో విడత రాయితీ గొర్రెలు పంపిణీ చేయాలని కోరుతూ ఖానాపూర్ నియోజకవర్గ కుర్మ, యాదవ సంఘం నాయకులు సోమవారం నిర్మల్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల్లోని గొల్లకుర్మలు రెండో విడతలో రాయితీ గొర్రెల కోసం 2022 సెప్టెంబర్‌లో ఒక్కో యూనిట్‌కు రూ.43750 చొప్పున డీడీలు చెల్లించినట్లు పేర్కొన్నారు. వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎట్టేం దేవన్న, రాపెల్లి రవీందర్, సుధాకర్, ఎర్రన్న, రాజమల్లయ్య, మల్లేశ్, వెంకన్న, శ్రీను, భరత్ తదితరులు ఉన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

గ్రామాల్లోని సమస్యలు పరిష్కరిస్తాం

లక్ష్మణచాంద: గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. సోమవారం లక్ష్మణచాందలోని తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎంపీపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2024–25లో వివిధ గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల గురించి చర్చించారు. గ్రామాల్లోని సమస్యలను సర్పంచ్‌లు, ఎంపీటీసీల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ నసీరుద్దీన్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ నజీర్‌ఖాన్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ అడ్వాల పద్మ

యాంటీ రేబిస్ టీకాలు వేయించాలి

భైంసాటౌన్: పెంపుడు జంతువులైన కుక్కలు, పిల్లులకు రేబిస్ నిరోధక(యాంటీ రేబిస్) టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని భైంసా ప్రాథమిక పశువైద్య కేంద్రం వైద్యులు విఠల్ అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని పశువైద్య కేంద్రంలో రేబిస్ వ్యాధి నిరోధక ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్ హాజరై ప్రారంభించారు. కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, రవి ఉన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అబ్దుల్ రజాక్

మొగి పురుగుతో అప్రమత్తంగా ఉండాలి

సోన్: వరి పంటను దెబ్బతీసే మొగి పురుగుతో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో వినోద్ అన్నారు. సోమవారం మండలంలోని మాదాపూర్‌లో వరి పొలాలను ఏవో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. జింక్‌లోపాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మొగి పురుగు నివారణకు 3 జీ గుళికలను చల్లుకోవాలని సూచించారు. ఏఈవో అశోక్, మహేందర్‌రెడ్డి, సాజిత్ తదితరులున్నారు.


పొలాన్ని పరిశీలిస్తున్న ఏవో వినోద్

'నర్సారెడ్డికి మీరిచ్చే గౌరవం ఇదేనా'

- మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ అధ్యక్షుడు, మంత్రిగా పనిచేసిన పి.నర్సారెడ్డికి మీరిచ్చే గౌరవం ఇదేనా అని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సారెడ్డి అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అప్పటి సీఎం జలగం వెంగళరావు మంత్రివర్గంలో నీటి పారుదలశాఖ, రెవెన్యూ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. వరుసగా మూడు సార్లు నిర్మల్ ఎమ్మెల్యేగా, తర్వాత ఎంపీగా ప్రజా సేవలో కొనసాగిన నర్సారెడ్డి అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. నర్సారెడ్డికి మీరిచ్చే గౌరవం ఇదేనా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ ఏర్పాటు

ముధోల్: మండల కేంద్రంలోని నాగార్జుననగర్ బుద్ధవిహార్‌లో ముధోల్ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పోతన్నయాదవ్, ఉపాధ్యక్షులుగా ఖాలీద్‌పటేల్, దేవోజీ భూమేశ్, ప్రధాన కార్యదర్శిగా తాటివార్ రమేశ్, గౌరవ అధ్యక్షులుగా నారాయణ, ఎజాదుద్దీన్, కోశాధికారిగా సాయన్న, సంయుక్త కార్యదర్శి కోరి పోతన్న, అధికార ప్రతి నిధులుగా విశ్వంబర్, లక్ష్మణ్, రాహుల్, సంగోళ్ల పోతన్న, బలోల్ల బాబును ఎన్నుకున్నారు. ఏప్రిల్ 11లోగా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటపూర్ రాజేందర్, ఎంపీటీసీ సరళ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.


ఎన్నికైన కమిటీ సభ్యులు

ఇష్టానుసారంగా 'ఉపాధి' పనులు

ఖానాపూర్: మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు ఇష్టానుసారంగా మారాయి. ప్రభుత్వం ఏటా సామాజిక బృందం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి క్షేత్రస్థాయిలో ఉపాధి పనులు పరిశీలించి నాణ్యత లేకుండా చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటున్నా.. మార్పు రావడం లేదు. సోమవారం మండలంలోని బాదన్‌కుర్తి, దేశ్యానాయక్‌తండాల్లో ఉపాధి గ్రామసభలు నిర్వహించారు. బాదన్‌కుర్తిలో బృహత్ ప్రకృతి వనంలో నాటిన 1815, హరిత వనంలో 801, ఇతర చోట్ల 453 మొక్కలు చనిపోయినట్లు తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు. పలువురికి తక్కువ కూలీ చెల్లించడం, జాబ్‌కార్డ్ అప్‌డేట్ చేయకపోవడం, పేస్లిప్‌లు ఇవ్వకపోవడం, అకౌంట్ ఎర్రర్ వంటి సమస్యలతోపాటు కూలీలకు ప్రతి నెలా పనులపై అవగాహన కల్పించడం లేదని బృందం సభ్యులు తేల్చారు. రెండు వర్క్ ఐడీల్లో సుమారు రూ. 37 లక్షల పనుల రిజిస్టర్లు ఇవ్వలేదన్నారు. పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రూ.69 లక్షలతో పనుల రికార్డులను తనిఖీ బృందానికి ఇవ్వలేదని డీఆర్పీ ముఖేశ్ తెలిపారు. కార్యక్రమంలో పార్శపు శ్రీనివాస్, మాదాస్తు నవీన్, తిరుపతి, సురేందర్, ప్రశాంత్, సురేశ్, మహ్మద్, బండి వెంకాగౌడ్, దొంతుల గంగరాజం, సాజిద్, గంగారెడ్డి, బండి రాజన్న, రాజు తదితరులు ఉన్నారు.


బాదన్‌కుర్తిలో మాట్లాడుతున్న అధికారులు